
## జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి సహకరిస్తా: మంత్రి అజహారుద్దీన్

**కొత్తూరు, జనవరి 25, ప్రభాతవార్త :** కొత్తూరు మండలం ఇనుముల్ నర్వలో ఉన్న చారిత్రాత్మక హజరత్ జహంగీర్ పీర్ దర్గాను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ ఆదివారం దర్శించుకున్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, అభివృద్ధి పనులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రామ్మోహన్ న్యాజ్‌లతో కలిసి మంత్రి బాబా దర్శనం చేసుకున్నారు. దర్గా ప్రాంగణంలో స్థానికులు, భక్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో మంత్రి అజహారుద్దీన్ మాట్లాడుతూ, గతం గతహా.. ఎలాంటి వివాదాలకు తావులేకుండా దర్గాను భక్తుల అవసరాలకు



దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న అజహారుద్దీన్


అనుగుణంగా అభివృద్ధి చేస్తాం. ఎమ్మెల్యే శంకర్ కోరుకున్న విధంగా పనులు చేపడతాం అని స్పష్టం చేశారు. దర్గా అభివృద్ధిపై ఇప్పటికే అసెంబ్లీలో పలుమార్లు వినతిపత్రాలు అందాయని, వాటిని పరిగణనలోకి తీసుకొని త్వరలోనే కార్యాచరణ సిద్ధం చేస్తామని మంత్రి తెలిపారు. తొలిసారి ఈ పవిత్ర స్థలాన్ని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. భక్తుల కోరికలు తీరే ఈ పవిత్ర దర్గా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. అనంతరం భక్తులు, స్థానిక నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# అసలు దొంగలెవరు?




దౌలాపూర్ వద్ద నిర్మించిన పిఏసిఎస్ రైస్‌మిల్లు

**ఇతర ప్రాంతాల రైస్‌మిల్లు యంత్రాల ఫొటోలు చూపించి కొత్తవి కొన్నట్లు డ్రామా**

**అప్పట్లో ప్రేక్షక పాత్ర వహించిన పాలకవర్గం- చైర్మన్, సిఈవోపై డైరెక్టర్లు ఫిర్యాదు సొమ్ము రికవరీ చేయాలని బిఆర్ఎస్ డిమాండ్**

**తప్పంతా కాంట్రాక్టర్‌దేనంటూ నాలుగునెలల క్రితం పాలకవర్గం ఫిర్యాదు**

**మిల్లు నిర్మాణంలో ఖర్చుల ఆధారాలను చూపడంతో చర్యలు తీసుకోలేకపోయిన పోలీసులు- డిఎస్పీ ముందు అంతా చెప్పేశా : కాంట్రాక్టర్ విజయభాస్కరరెడ్డి**

**చీటింగ్ కేసు నమోదు చేసినా విచారణకు బ్రేక్ - ఇప్పటి వరకు రికవరీ కాని ప్రజాధనం**

**పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలు నిగ్గుతేల్చాలని రైతుల డిమాండ్**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఉల్టాచోర్ కోత్వాల్.. దానర్థమేమిటంటే దొంగతనం చేసిన వ్యక్తే ఇతరులను దొంగా అనడం. సరిగ్గా అదే కోవలోకి వస్తుంది యాలాల పిఏసిఎస్ రైస్‌మిల్లుల కుంభకోణం. యంత్రాల పేరిట అడ్వాన్సుగా నిధులు కాజేసిన కేసు నత్తనడకన సాగు తోంది. యంత్రాలు అమర్చకుండా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. పైగా దీనికి కాంట్రాక్టర్‌నే బాధ్యున్ని చేశారు. ట్విస్ట్ ఏమిటంటే కుంభకోణం సూత్రధారులు కేసునుంచి తప్పించుకుంటున్నారు.

నాలుగు నెలల క్రితం చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ముందుకు సాగనీయడం లేదు.

జిల్లాలో మూడేండ్ల క్రితం 11 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు రైస్‌మిల్లులు మంజూరయ్యాయి. ఒక్కో రైస్‌మిల్లుకు రూ.2 కోట్లు వెచ్చించారు. విశాలమైన స్థలాల్లో ఆధునిక యంత్ర సామగ్రిని అమర్చాలి. నామినేషన్ పద్ధతిన కాంట్రాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ముమ్మరం చేశారు. తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండలంలో కూడా ఓ రైస్‌మిల్లు మంజూరైంది. చెన్నారం-దావులాపూర్ మార్గంలో ఎత్తైన ప్రదేశంలో దాన్ని నిర్మించారు. రెండేళ్ల క్రితం యంత్రాల కోసం అడ్వాన్సుగా రూ.54 లక్షల నిధులను హైదరాబాద్ జిల్లా సహకార బ్యాంకు ద్వారా డ్రా చేశారు. యంత్రాలను మాత్రం అమర్చలేకపోయారు. పనులు పూర్తయినట్లు ఇతర ప్రాంతాల రైస్‌మిల్లు యంత్రాల ఫొటోలు పెట్టి పల్లవి ఇన్‌ఫ్రా పేరిట డబ్బులు డ్రా చేశారు. దీనిపై యాలాల పిఏసిఎస్ పాలకవర్గం పెద్దగా పట్టించుకోలేదు. దాంతో పాలకవర్గంపై కూడా అనుమానాలు వచ్చాయి. ఈ వ్యవహారంలో పిఏసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సిఈవో వేణు పాత్రపై సందేహాలు వ్యక్తం చేస్తూ పలువురు డైరెక్టర్లు, బిఆర్ఎస్ నేతలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దుర్వినియోగానికి చైర్మన్, సిఈవోలే బాధ్యుల్ని చేసి వారి నుంచి రికవరీ చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడు రోజుల క్రితమే డిప్యూటీ జనరల్ మేనేజరు కిరణ్‌కుమార్‌కు ఫిర్యాదును మెయిల్ చేశామని తెలిపారు.

ఈ కుంభకోణం ఇలా జరిగిన నేపథ్యంలో స్థానికంగా తీవ్ర దుమారం రేపింది. దిద్దుబాటు చర్య చేపట్టాలనే ఆత్రుతతో ఇది పల్లవి ఇన్‌ఫ్రా కాంట్రాక్టర్ తప్పిదమేనంటూ పాలకవర్గం ఎదురుదాడికి దిగింది. అంతేకాకుండా సదరు కాంట్రాక్టర్ విజయభాస్కరరెడ్డిపై నాలుగు నెలల క్రితం యాలాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎస్ఐ విఠల్‌రెడ్డి చీటింగ్ కేసు నమోదు చేశారు. కానీ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారు. దానికి కారణం కాంట్రాక్టర్ పొరపాటు పెద్దగా కనిపించలేదని సమాచారం. ఈ వ్యవహారంలో పాలకవర్గం వ్యవహారంపై పోలీసులకు అనుమానాలు వ్యక్తమయ్యాయని తెలుస్తోంది.

మిల్లు నిర్మాణంలో రూ.1.50 కోట్ల విలువైన పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి పూర్తి ఆధారాలను పోలీసుల ముందు ప్రవేశపెట్టారు. తన తప్పిదం లేదంటూ అప్పటి డిఎస్‌పి బాలకృష్ణారెడ్డి ముందు వివరించారు. దాంతో కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్య తీసుకోలేదని తెలుస్తోంది. అసలు కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలా, వద్దా అనే సందేహాలతో కాలయాపన చేసిన పోలీసులు మీడియాకు కూడా పూర్తి సమాచారం ఇవ్వలేకపోయారు. కానీ చీటింగ్ కేసు నమోదు చేసి విచారణను గాలికొదిలేశారు. ఇప్పటి వరకు ప్రజాధనం మాత్రం రికవరీ చేయలేకపోయారు.

మరోసారి ఉన్నతాధికారులకు సమగ్ర వివరాలను అందజేస్తామని కాంట్రాక్టర్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తమ ప్రమేయం లేదంటూ యాలాల పిఏసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, సిఈవో వేణు వివరణ ఇచ్చారు. విచారణకు పూర్తిగా సహకారం అందజేస్తామని స్పష్టం చేశారు. ఇలా ఉండగా బషీరాబాద్, శివారెడ్డిపేట పిఏసిఎస్‌లలో కూడా రైస్‌మిల్లు నిర్మాణాల్లో దుర్వినియోగం జరిగినట్లు సమాచారం. పూర్తిస్థాయి విచారణ జరిపితే అనేక వాస్తవాలు వెలుగు చూస్తాయని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైస్‌మిల్లుల నిర్మాణానికి కమీషన్ల రూపంలో పలు పాలకవర్గాలు భారీ ఎత్తున వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.



మహా విష్ణో...

## మార్తాండా

## సప్త వాహనాలపై శ్రీవారి దర్శనం

### కొడంగల్ టిడిడి ఆలయంలో ఘనంగా రథసప్తమి

**కొడంగల్, జనవరి 25ప్రభాతవార్త :** కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ ంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిటిడికి అనుసంధానంగా ఉన్న ఈ ఆలయంలో తిరుమల తరహాలోనే ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవేంకటేశ్వర స్వామివారు సప్త వాహనాలపై ఊరేగుతు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వేళల్లో వాయిద్యం, సుప్రభాతంతో మొదలు శ్రీవారికి తోమాల సేవ, అర్చన అనంతరం అభిషేక పూజలు నిర్వహించారు. సూర్యప్రభ, చిన్నశేష వాహనం, గరుడ వాహన సేవ, హనుమంత వాహనసేవల అనంతరం మధ్యాహ్నం 12గంటలకు ఉత్సవమూర్తులకు అభిషేక పూజలు నిర్వహించారు. అలయ ఈఓ రాజేందర్‌రెడ్డి, ధర్మకర్తలు నందారం రత్నంతో పాటు హైదరాబాద్ తదితర పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి రథసప్తమి వేడుకలను తిలకించారు.

## కీసర కమిషనర్ సారూ..

# జర ఇటు చూడరూ!

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త :** శామీర్‌పేటలో అధికారుల బాధ్యతారాహిత్యం ప్రజలకు శాపంగా మారింది. మున్సిపాల్టీని గ్రేటర్‌లో విలీనం చేస్తే మరిన్ని మౌలిక వసతులు పెరుగుతాయని ఆశపడిన

### చక్కని రోడ్డుకు చిక్కులు

- శామీర్‌పేట మున్సిపల్ సిబ్బంది నిర్వాకం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు
- రోడ్డు తవ్వి పనులు అసంపూర్తిగా నిలిపివేత - రాకపోకలకు మార్గం లేక నిలిచిపోయిన ఆర్‌టిసి బస్సులు, స్కూలు వ్యాన్‌లు స్థానికులకు తీవ్ర అసౌకర్యం

స్థానికులకు పెనం మీద ఉన్న రొట్టె పొయ్యిలో పడిన చందంగా మారింది. వివరాల్లోకి వెళితే.. గత రెండు నెలల క్రితం శామీర్‌పేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.60 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా పాత పంచాయతీ ఆఫీస్ వద్ద సిసి రోడ్డు మధ్యలో కొంతదూరం జెసిబి యంత్రాలతో తవ్వారు. అదే సమయంలో శామీర్‌పేట మున్సిపాల్టీ హైదరాబాద్ పురపాలక సంస్థలో విలీనం అవడంతో మున్సిపల్ సిబ్బంది డ్రెయినేజి పనులను అర్ధంతరంగా నిలిపివేశారు. అక్కడ అప్పటికే తవ్విన రోడ్డును పునరుద్ధరించలేదు. తవ్విన చోట వెస్టేజ్ తీయకుండ వదిలేశారు. సిమెంట్ రాళ్ల రోడ్డు మధ్యలో దిబ్బగా పేరుకుపోయాయి. మరోవైపు రోడ్డు పక్కనే పైప్‌లను తీసుకువచ్చి పడేశారు. దీంతో ఆ మార్గం మరింత ఇరుకుగా మారటంతో



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం

పరిసర గ్రామాల నుంచి వచ్చే ఆర్‌టిసి బస్సులు, స్కూలు వ్యానుల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడపాదడపా ద్విచక్రవాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. తూంకుంట మున్సిపాల్టీ జిహెచ్ఎంసిలో విలీనం కావటంతో ఈ సమస్యను పట్టించుకునే అధికారులు స్థానికంగా కనిపిచటంలేదు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తిచేయటానికి చర్యలు తీసుకోవాలని శామీర్‌పేట పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## గట్టు మైసమ్మ ..

# బోనాలు తెచ్చేనమ్మ

### వైభవంగా జాతర ప్రారంభం- పోటెత్తిన భక్తులు

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం శ్రీగట్టు మైసమ్మ జాతర ఘనంగా ప్రారంభమైంది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో మైసమ్మగుట్ట ప్రాంతం జనసంద్రంగా మారింది. మైసమ్మ తల్లి దర్శనానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు బారులు తీరారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీచైర్‌పర్సన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, డిసిసి మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, పోచారం మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ ఇంచార్జ్ ఈఓ శ్రీకాంత్ వారిని శాలువాలతో సన్మానించారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి అధికారులు, పోలీసులు, సిబ్బంది అమ్మవారి జాతరకు తగిన ఏర్పాట్లు చేశారు. జాతరలో మంచినీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలు కల్పించి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకున్నారు. దేవాలయానికి రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు మెట్లపైన క్యూలైనులో దర్శనానికి రాను పోను వరుసలు చేశారు. కొండపై ముగ్గురు అమ్మవార్లు గట్టుమైసమ్మ, మహంకాళీ, కరకాళమ్మలకు బోనాలు సమర్పించడానికి ఉదయం నుంచే మహిళలు బారులు తీరారు. జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొని నిలబడి తిలకించారు.

**రంగంలో భవిష్యవాణి**


రంగంలో అమ్మవారి భక్తుడు మైసమ్మతల్లి పూనకంతో భవిష్యవాణి వినిపించారు. రంగం ఘట్టం వద్ద ఏలాంటి గొడవలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఘట్‌కేసర్, బొక్కోనిగూడ, శివారెడ్డిగూడ, ఘణాపూర్ తదితర కాలనీల భక్తులు బోనాలను డప్పుశబ్దాలు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఘట్‌కేసర్ నుంచే కాక హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ, మేడ్చల్ జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు జాతరకు వచ్చారు. అమ్మవారికి చీరలు, ఆలయానికి దార రాజేశ్వర్-ప్రీతి దంపతుల ఆధ్వర్యంలో పూల అలంకరణ చేయించారు. భక్తులకు అన్నోజీగూడ సూర్య యూత్ సభ్యులు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ జేఏసీ సభ్యులు అమ్మవారి ప్యాకెట్ క్యాలెండర్‌ను అందజేశారు. గుట్టపై పరిసరాల్లో పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాతర బందోబస్తును టీవీల ద్వారా పరిశీలించారు. ఉప్పల్ జోన్ అదనపు డిసిపి వెంకటరమణ, ఏసీపీ చక్రపాణి పర్యవేక్షణలో ఆలయం వద్ద పోలీస్ కేంద్రంలో ఇన్‌స్పెక్టర్లు బాలస్వామి,

మిగతా 4లో



అమ్మ దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్‌రెడ్డి, మల్లారెడ్డి

# మద్దతు కోసం సకల మర్యాదలు



**-కార్యకర్తల నుంచి ఓటర్ల వరకూ గ్రాండ్ పార్టీలు**

**- సర్వే ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియతో ఆశావహుల కొత్త ఎత్తులు**

**- ఫామ్‌హౌస్‌లలో విందు రాజకీయంతో మచ్చిక చేసుకునే ప్రయత్నాలు**

**- వార్డు టికెట్ల కోసం కాంగ్రెస్ నాయకుల్లో పోటాపోటీ**

**- బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా దాదాపు ఖరారు..?**

**- నోటిఫికేషన్ వచ్చాక జాబితా వెల్లడి**

**బిజెపి అభ్యర్థుల ఎంపికకు కసరత్తులు**

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీల్లోని గ్రామాల్లో (వార్డుల్లో) పొలిటికల్ వార్ షురూ అయింది. అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీల్లోని వార్డులకు పోటీ చేయాలను కుంటున్న ఆశావహులు మద్దతు కోసం పలువురితో గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో, ఫామ్ హౌస్‌లలో రహస్య మంతనాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచే పార్టీల నాయకులను, కార్యకర్తలను బుజ్జగించటం, ఒప్పించి ఆ తరువాత విందులు ఇవ్వటం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పార్టీల పరంగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ స్థానిక ఎన్నికలు కావటంతో గ్రామాల్లో మద్దతుదారులను, అభిమానులను కూడగట్టుకుని ఓటు బ్యాంకును పొందటానికి పార్టీల ఆశావహులు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా అలియాబాద్ మున్సిపాల్టీల్లో 20వార్డులు, మూడు చింతలపల్లి మున్సిపాల్టీలో 24వార్డులు ఉన్నాయి. అయితే ఆ రెండు మున్సిపాల్టీల్లోనూ కాంగ్రెస్ పార్టీ ముందుగా పార్టీ టికెట్ల కోసం పోటీ కొనసాగుతున్నట్లు పార్టీ ఇన్‌చార్జిలు వార్డుల్లో పోటీకి టికెట్ ఎవరికి ఇస్తే గెలుస్తారన్న దానిపై ఆరా తీస్తూ కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం.

అయితే మున్సిపాల్టీలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ సమావేశాలు నిర్వహించటంలో, అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలు నిర్వహించటంలోనూ ముందు వరుసలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు చెప్పవచ్చు. అయితే మున్సిపాల్టీల వార్డులకు పోటీ విషయానికి వస్తే మాత్రం పార్టీ టికెట్ల కోసం పలువురి పేర్లు ప్రతిపాదనలు వచ్చినట్లు, వీటిలో కూడ ఆయా మున్సిపాల్టీల్లో కాంగ్రెస్‌లో వివిధ వార్డులకు ఇద్దరు, ముగ్గురు నాయకులు చొప్పున ఉన్నట్లు డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, పార్టీల ఇన్‌చార్జిలతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో పలువురు నాయకులు కాంగ్రెస్ టికెట్ కోసం విఫల ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సర్వే ప్రకారం కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఖరారు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పష్టం చేసిందని చెప్పవచ్చు. ఇక ఇదీ ఇలా ఉండగ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం అవుతుంది. బిఆర్ఎస్ నుంచి ఆయా మున్సిపాల్టీల్లోని వార్డులకు పోటీ చేయాలనుకున్న వారి పేర్లు ప్రతిపాదనలు తీసుకోవటం, అందులో నుంచి మున్సిపాల్టీలో వార్డులకు అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తి జరిగినట్లు, బి ఫామ్ ఇవ్వటానికి జాబితా సిద్ధం అయినట్లు, అయితే ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే బి ఫామ్ ఇస్తూ పార్టీ అభ్యర్థులను ప్రకటించనున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు కేవలం యువతీ,యువకులకు సిఎంఆర్ ట్రోఫీ క్రికెట్ పోటీలు నిర్వహించటం జరిగింది. ఇక బిఆర్ఎస్ సమావేశాలు అంటూ లేకుండ మున్సిపాల్టీల్లో గ్రామాల వార్డుల వారీగ నాయకులను పిలిపించి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థులను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. వార్డులకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు గ్రామాల్లో వారి అనుచరులుతో కలిసి రహస్య ప్రాంతాల్లో ఓటర్లను ఆకట్టుకోవటానికి క్యాడర్‌ను మచ్చిక చేసుకోవటానికి మంతనాలు జరుపుతున్నారు. వార్డులకు (కౌన్సిలర్ పదవికి) పోటి చేయటానికి సిద్ధంగ ఉన్న నాయకులు మాత్రం విందులు ఇవ్వటం, మచ్చికలు చేసుకోవటం, సిట్టింగులు ఏర్పాటు చేయటం షురూ అయింది. గ్రామాల శివారుల్లో వ్యవసాయ క్షేత్రాల్లో, ఫామ్‌హౌస్‌ల్లో ఎన్నికల హడావుడి కనిపిస్తోంది. ఇక బిజెపి పార్టీ నుంచి కూడ వార్డుల్లో పోటీకి నిలపటానికి పలువురు పేర్లను ప్రతిపాదనలు తీసుకుని బిజెపి అభ్యర్థుల ఎంపికకు కసరత్తులు జరుగుతున్నట్లు మున్సిపాల్టీల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణముదిరాజ్, టి.నరేందం గౌడ్‌ల నుంచి సమాచారం. బిజెపిలో కొన్ని వార్డుల్లో మాత్రమే ఇద్దరు చొప్పున పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు ఆ రెండు మున్సిపాల్టీల్లోనూ దాదాపు బిజెపి నుంచి వార్డుల్లో పోటీకి దింపటానికి పార్టీ నాయకులు కసరత్తులు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఇదీ ఇలా ఉండగ అలియాబాద్ మున్సిపాల్టీ చైర్మన్ పదవి (జనరల్-మహిళ) రిజర్వేషన్ ఉండటం, మూడుచింతలపల్లి మున్సిపాల్టీ చైర్మన్ పదవి (ఎస్సీ-జనరల్) కావటంతో, ఆయా పార్టీల సీనియర్ నాయకుల్లో కొందరు చైర్మన్ పదవిని ఆశించటం రిజర్వేషన్లు తారుమారు కావటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. ప్రస్తుతం వార్డు లకు పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేయటంలో కాంగ్రెస్, బిజెపి ఆయా పార్టీల ఇన్‌చార్జిలు నిమగ్నమయ్యారు.



డ్వాక్రా భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్

## నాగులపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం

..సర్పంచ్ నాగిరెడ్డి

**పెద్దేముల్, జనవరి 25, ప్రభాతవార్త:** నాగులపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని సర్పంచ్ నాగిరెడ్డి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామంలో యంజిఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో నూతన డ్వాక్రా భవన నిర్మాణ పనులకు సర్పంచ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ పనులు, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం తదితర మౌళిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. డ్వాక్రా భవన నిర్మాణం చేపట్టడం ద్వారా మహిళలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. ప్రజాప్రతినిధుల, అధికారుల, గ్రామపెద్దల, యువకుల సహకారంతో మండలంలోనే నాగులపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఎంతో కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు యం.రమేష్, హెచ్.అశోక్, సీనియర్ నాయకులు శేఖర్, గ్రామస్తులు వీరారెడ్డి, హన్మంతు, అశోక్‌గౌడ్, బి.శ్రీనివాస్, మంగలి బస్వరాజ్,యాదప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పై అడుగులు

హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**కేశంపేట, జనవరి 25, ప్రభాతవార్త :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నడుం బిగించి ముందుకు సాగుతున్న గ్రామ సర్పంచ్ చొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ ముదిరాజ్. కేశంపేట మండల పరిధిలోని కొనాయ పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ చొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ ముదిరాజ్ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఆదివారం గ్రామంలో ఉన్నటువంటి పలు సమస్యలపై వాటి పరిష్కార దిశగా ముందుకు సాగారు గ్రామంలో ఉన్న మోరీ కాలువలు, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఉన్న పలు కాలనీలలో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేందుకు మట్టిని పోయించి ట్రాక్టర్ సహాయంతో గుంతలను పూడ్చే పనులను చేపట్టారు. గ్రామంలో పలు కాలనీలలో గుంతల మయంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హనుమంతు నాయక్ వార్డు సభ్యులు రంగ నరసింహా, చిత్రా మోని శ్రీలత రాజు, బర్ల రామకృష్ణ, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపాలిటీకి కాంగ్రెస్ ఇచ్చిన నిధులు శూన్యం

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,జనవరి 25,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి ఎలాంటి నిధులు మంజూరీ చేయలేదని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఆదివారం ఆయన కొడంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కెసిఆర్ సిఎంగా రూ.100ల కోట్లు మంజూరీ చేయిస్తే వాటిని ప్రారంభోత్సవం,శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు.కొత్తగా కొడంగల్ మున్సిపాలిటీకి నిధులు మంజూరీ చేసింది ఏమిలేదన్నారు.వరంగల్‌లో రైతులకు రూ.2కోట్లు ఇచ్చి ఈ కొడంగల్‌లో ఉన్న రైతులకు రూ.6లక్షలు అందిస్తూ వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు.కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ హయాంలోనే జరిగిందని గుర్తుచేశారు.సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 6 గ్యారెంటీలు,420 హామీలు ఏమైయ్యాయని ప్రశ్నించారు.అన్ని రంగాల్లో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని,ఈ ప్రభుత్వంపై అన్నివర్గాల్లో అసంతృప్తి నెలకొందని ,కొడంగల్ మున్సిపాలిటీకి జరుగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి,నాయకులు మధుసుదన్‌యాదవ్,మధు సుదన్ రెడ్డి, దయాకర్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,కోట్ల యాదగిరి,రమేష్‌బాబు,శేరి నారాయణ రెడ్డి,నవాజ్,రమేష్‌బాబు,భీములు,వెంకట్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు సూర్య యూత్ నీటి వితరణ




జాతరలో భక్తులకు నీటిబాటిళ్లను పంపిణీ చేస్తున్న సూర్య యూత్ సభ్యులు

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** ఆదివారం ఘనంగా జరిగిన ఘట్‌కేసర్ ఘట్టుమైసమ్మ జాతరలో భక్తులకు అన్నోజీగూడ సూర్య యూత్ ఆధ్వర్యంలో నీటిబాటిల్స్‌ను అందజేశారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన త్రాగునీటి పంపిణీ కార్యక్రమాన్ని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డితో కలిసి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ప్రారంభించి భక్తులకు నీటిని అందించారు. దాదాపు 4 వేల వాటర్ బాటిళ్లను పంపిణీ చేసిన యూత్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. యువజన సంఘాలు సేవా కార్యక్రమాలలో ముందుండాలని మల్లారెడ్డి సూచించారు. వందల మంది భక్తులు వచ్చి నీటి బాటిళ్లను తీసుకొని తమ దాహార్తిని తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్, యంజాల శ్రీధర్‌గౌడ్, కెఎం రెడ్డి, జితేందర్‌నాయక్, సూర్యయూత్ అధ్యక్షులు బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి యంజాల శివగౌడ్, సభ్యులు అల్వాల సంతోష్‌గౌడ్, రామనందం, బద్రి, శ్రీకాంత్‌గౌడ్, కిరణ్, రఘురాం, లోకేష్, వీరేశ్, శశి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హరిత విద్యాలయాలుగా మూడు పాఠశాలలు ఎంపిక




కొండాపూర్ ప్రాథమిక పాఠశాల



పాఠశాల పరిసరాలలో పూలమొక్కలు, పచ్చదనం

..మండల విద్యాధికారి నర్సింగ్‌రావు

**పెద్దేముల్, జనవరి 25, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా స్థాయిలో పెద్దేముల్ మండలంలోని మూడు పాఠశాలలు స్వచ్ఛ హరిత విద్యాలయాలుగా(ఎస్‌హెచ్‌విఆర్)ఎంపికైనట్లు మండల విద్యాదికారి నర్సింగ్‌రావు అన్నారు.

ఈ సందర్భంగా యంఈఓ నర్సింగ్‌రావు మాట్లాడుతూ మండలంలోని కందనెల్లి జడ్‌పిహెచ్‌ఎస్, గొట్లపల్లిటిఎస్ఎంఎస్ మాడల్ స్కూల్, కొండాపూర్ యంపిపిఎస్ పాఠశాలలు స్వచ్ఛ హరిత విద్యాలయాలుగా ఎంపికైనట్లు తెలిపారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జిల్లా స్థాయి స్వచ్ఛత పురస్కారాలు అందుకోనున్నట్లు చెప్పారు.

# జాతీయ ఉపాధిహామీ పథకాన్ని పునరుద్ధరించాలి

\- చల్లా నరసింహారెడ్డి

**రంగారెడ్డి అర్బన్, జనవరి 25,ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి నిర్వీర్యం చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని తోల్కట్ట గ్రామంలో పథకం పేరుమార్పును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథన్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా విశ్వనాథన్ మాట్లాడుతూ, 140 కోట్ల మంది భారతీయులు జాతిపితగా భావించే మహాత్మా గాంధీ పేరుతో 2005లో పార్లమెంట్ ఆమోదంతో చట్టం రూపుదిద్దుకుందని గుర్తు చేశారు. 200607లో వెనుకబడిన జిల్లాల్లో ప్రారంభమై, 200809 నాటికి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన ఈ పథకం గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలిచిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన 197/2025 బిల్లు ద్వారా పథకాన్ని రద్దు చేసి`వికసిత్ భారత్ జీరామ్‌జీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకురావడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. పేరుమార్పుతో పాటు రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని మోపుతూ, పనుల ఖర్చులో 40 శాతం రాష్ట్రాలే భరించాలనే నిబంధన ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. పనుల స్వరూపం, ప్రాంతాల నిర్ణయంలో కేంద్రానికే పూర్తి అధికారం ఇవ్వడం రాష్ట్రాల హక్కులను హరించడమేనని విమర్శించారు.

ఉపాధి హామీ రోజులను 100 నుంచి 125కి పెంచుతున్నామని చెబుతూనే, వ్యవసాయ కాలంలో రెండు నెలలు పనులను నిషేధించడం కార్మికులకు అన్యాయమని తెలిపారు. యంత్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా కూలీలకు పని అవకాశాలు తగ్గించే ప్రయత్నం



జరుగుతోందన్నారు.

జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పథకాల పేర్లు మార్చి ఫెడరల్ విధానాన్ని విస్మరిస్తోందన్నారు. 2014 తర్వాత 32 పథకాల పేర్లు మార్చి, గాంధీ–నెహ్రూ వంటి నాయకుల పేర్లు తొలగించి, బీజేపీ సిద్ధాంతకర్తల పేర్లు పెట్టారని విమర్శించారు. పేదరికం తగ్గిందన్న కారణంతో గ్రామీణ పేదలకు ఉపాధి లేకుండా చేయడం అమానుషమన్నారు.

పాత చట్టం ఏడాది పాటు చర్చించి అమలులోకి తీసుకువచ్చారని, కొత్త చట్టాన్ని మాత్రం కనీసం పార్లమెంట్ సభ్యులతో కూడా చర్చించకుండా తీసుకురావడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ఫెడరల్ స్ఫూర్తితో సమూల మార్పులు చేసే వరకు అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణతో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అసమానతలు రూపుమాపిన అంబేద్కర్ మహనీయుడు




ఘట్‌కేసర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పిస్తున్న మల్కాజ్‌గిరి ఎంపి రాజేందర్

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** భారతదేశాన్ని ఒక గొప్ప రాజ్యాంగా రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ అనఇ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 250వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపి రాజేందర్‌తో పాటు డిఐసిసిఐ (డిక్కి) జాతీయ అధ్యక్షులు–పద్మశ్రీ అవార్డు గ్రహీత నర్రా రవికుమార్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ఎంపి రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సమానత్వం, ఆత్మీయత, మానవత్వం నిండిన రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. ఆయన ఆలోచనా విధానాలను అందరూ కలిసి ముందుకు తీసుకువెళ్లాలని, ఆశయాల సాధనకు అనుగుణంగా సమాజ శ్రేయస్సు కోసం యువత కృషి చేయాలని సూచించారు. రవికుమార్ మాట్లాడుతూ ప్రబుద్ధ భారత్ అంతర్జాతీయ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ప్రతిరోజు నిత్యపూల కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఉభయ తెలుగు రాష్ట్రాలలో 100కు పైగా ప్రాంతాల్లో నిత్యపూల మాళ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం హక్కులను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.

నేను నాదేశం ఈరెండిటిలో నాకు దేశమే ముఖ్యం అని అంబేద్కర్ మాటలను ముఖేష్ సూక్తిగా చెప్పారు. అనంతరం అందరూ భారత రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేశారు.

ఈసందర్భంగా స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షులు కుంటోళ్ల యాదగిరి డిక్కి జాతీయ అధ్యక్షులు రవికుమార్‌కు భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మీసాల మల్లేష్, బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి, మాజీ సర్పంచులు పోతబత్తిని స్టీవెన్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మాజీ ఉపసర్పంచ్ బోనకుర్తి అర్జున్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు బసవరాజుగౌడ్, మున్సిపల్ బిజెపి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు చెల్లక శ్రీధర్, బర్ల రాధాకృష్ణ, నాయకులు గుండ్ల బాల్‌రాజ్, బండారు రాందాస్, ఇరిటం శ్రీనివాస్, నర్సింహ్మా, విక్రాంత్‌రెడ్డి, బాలుయాదవ్, శ్రీనివాస్, శివ, అనిల్, రమేశ్‌నాయుడు, నరేశ, పవన్‌సింగ్, రేఖసోనీ, రాజేశ్‌కుమార్, నర్సింగ్‌రావు, ఆనంద్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జూపల్లి సత్యనారాయణకు ఘనంగా నివాళులు

..ఇటీవల మృతిచెందటంతో చిత్రపటం వద్ద ప్రగాఢ సంతాపం..నాయకుల నివాళులు

..పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

ఎస్.హరివర్ధన్‌రెడ్డి,నక్క ప్రభాకర్‌గౌడ్



**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త :** శామీర్‌పేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి సత్యనారాయణ అకస్మాత్తుగ ఇటీవల మృతిచెందటంతో ఆయన చిత్రపటం వద్ద రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్,పలువురు నాయకులు పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపంను తెలియజేశారు. ఆదివారం శామీర్‌పేటలోని ఆయన నివాసం వద్ద దశదినకర్మ, సంతాప కార్యక్రమం జరిగింది. స్వర్గీయ జూపల్లి సత్యనారాయణ చిత్రపటానికి వారితో పాటు పలువురు నాయకులు పూలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి సత్యనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు పోచయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎం.మహేందర్‌యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.బాల్‌రాజ్‌గౌడ్, ఎం.రవీందర్‌రెడ్డి, ఎస్.బాల్‌రాజ్, నాగరాజు, కుమార్‌యాదవ్, చిన్న రమేశ్, వెంకట్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



గోదారంగనాయకస్వామి గరుడ సేవ నిర్వహిస్తున్న భక్తులు

# వైభవంగా గోదా రంగనాయకస్వామిగరుడసేవ

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లో ఆదివారం రథసప్తమి సందర్భంగా శ్రీగోదారంగనాయకస్వామి గరుడసేవ ఘనంగా జరిగింది. శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను అలంకరించి పల్లకిలో ఊరేగించారు. అర్చకుల మంత్రోచ్చారణాలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ, భక్తుల భక్తి పారవశంతో గరుడ సేవ ఆంజనేయస్వామి ఆలయం వరకు వెళ్లి తిరిగి గుడి ప్రాంగణానికి చేరుకుంది. రథసప్తమి సందర్భంగా తిరుపతిలో స్వామికి గరుడ సేవ నిర్వహించిన సమయంలోనే ఎదులాబాద్‌లో కూడా గరుడ వాహనంపై ఊరేగించారు. పలువురు భక్తులు విచ్చేసి స్వామి గరుడసేవలో పాల్గొని పరవశించి నృత్యాలు చేస్తూ పల్లకి సేవ చేశారు. అత్యంత కమనీయంగా సాగిన గరుడ సేవను తిలకించడానికి హైదరాబాద్ నుంచి భక్తులు వచ్చారు. ఊరేగింపును విడియోలు, ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆలయ ధర్మకర్తలు టిపి శేషాచార్యులు, పార్థసారథిచార్యులు, పవనాచార్యులు, పణికుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ

## ముగ్గురికి తీవ్రగాయాలు

**తాండూర్, జనవరి 25, ప్రభాతవార్త :** తాండూర్ మండలం ఐబి సమీపంలోని పాత ఆంధ్రా బ్యాంకు సమీపంలో ఆదివారం రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు యువకులు గాయపడ్డారు. తాండూర్ ఎస్సీ కాలనీకి చెందిన నిఖిల్ అనే యువకుడు ఐబి నుండి ఆంధ్ర బ్యాంకు వైపు వస్తుండగా రెబ్బెన మండలం పులికుంట గ్రామానికి చెందిన సాయి, రాజేష్ అనే ఇద్దరు యువకులు పల్సర్ బైక్ మీద వెళుతుండగా ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో నిఖిల్, సాయిలకు తీవ్ర గాయాలు కాగా, రాజేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి తాండూర్ ఎఎస్ఐ ఉస్మాన్, బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుల్ అంజన్న చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పోలీసులు రహదారిపై పడిఉన్న బైకులను తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకులు

## మున్నూర్‌కాపు సర్పంచ్‌లకు సన్మానం



పర్సాపూర్ సర్పంచ్‌ను సన్మానిస్తున్న మున్నూర్‌కాపు సంఘం రాష్ట్ర నాయకులు

**కొడంగల్,జనవరి 25,ప్రభాతవార్త:** మున్నూర్‌కాపు సంఘం రాష్ట్ర నాయకత్వం అద్వర్యంలో ఆదివారం హైద్రాబాద్‌లోని రాజరాజేశ్వరీ గార్డెన్‌లో మున్నూర్‌కాపు సంఘం సర్పంచ్‌లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామ సర్పంచ్ కన్నం రాధశ్రీనివాస్‌రెడ్డిని మున్నూర్‌కాపు సంఘం రాష్ట్ర అద్యక్షులు పుటం పురుషోత్తంరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య,కార్యవర్గ సభ్యులు శాలువా,పూలమాలలతో సన్మానించారు.మున్నూర్‌కాపు సంఘం నాయకులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అన్నారు.కార్యక్రమంలో సంఘం కొడంగల్ నాయకులువెంకటేష్,కానుకుర్తినర్సి రెడ్డి,మున్నూర్‌బిచ్చప్ప,బాకారం చంద్ర శేఖర్,బాకారం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డిమృతి

పరామర్శించిన ఉప్పల్ వెంకటేష్

**తలకొండపల్లి, జనవరి25,ప్రభాత వార్త:** హైదరాబాద్ లోని చంపపేట కార్పొరేటర్



మృతుని పరామర్శి తున్న ఉప్పల వెంకటేష్

వంగ మధుసూదంరెడ్డి ఆకస్మాత్తుగా మృతి చెందటంతో ఆదివారం మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ పరామర్శించారు.మధుసూదంరెడ్డి అకాలమరణం తీవ్ర బాధాకరం. నేడు కర్మాన్‌ఘాట్‌లోని వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పూలమాలవేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. నిబద్ధత కలిగిన గొప్ప ప్రజానాయకుడిని కోల్పోవడం వ్యక్తిగతంగా తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.


## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**తలకొండపల్లి, జనవరి25,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దరువుల మైసయ్య(90), నెల 17న మృతి చెందాడు. ఆదివారం నాడు మృతుని కుటుంబ సభ్యులను జర్నలిస్ట్ నాయకులు దరువుల శంకర్ ప్రమర్శించారు.అనంతరం మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి 3వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు దరువుల శంకర్, మాజీ ఉపసర్పంచ్ నరేష్ రాజ్, మాజీ సర్పంచ్ దరువుల మల్లమ్మ నరసయ్య, గ్రామపంచాయతీ సభ్యులు దరువుల యాదయ్య, రజనీకాంత్, నాయకులు దరువుల చెన్నయ్య, అక్కల అంజయ్య గౌడ్, గోపాల్, పాండు, సంతు,నరసింహ, గణేష్ ,విజయ్, చిరంజీవి , సంపత్, రాజు, రవి, తదితరులు ఉన్నారు.

## గాయపడ్డ బాధితుడికి ఆర్థిక సహాయం

**తలకొండ పల్లి, జనవరి 25,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీ రామకృష్ణ పురం గ్రామానికి చెందిన పులికంటి రాజు ప్రమాదపువత్తు రేకుల ఇంటిపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇట్టి విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డిఅవేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పులికంటి రాజుని కలిసి పరామర్శించారు. తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.20 వేలు అందించడం జరిగింది.అలాగే పోతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి రూ.5 వేలు ,సింగిరెడ్డి ఎలమందరెడ్డి రూ.5 వేలు , దొందేటి ఎల్లమందరెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మొత్తంగా 35వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి పోతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి సింగిరెడ్డి ఎల్లమందరెడ్డి దొందేటి రాజు రబ్బానీ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా సూర్యభగవానుడికి హోమం పూజలు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 25, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ శ్రీ స్వయంభు అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం గణపతి హోమం, అష్టలక్ష్మి హోమాలతో పాటుగా ప్రత్యక్షదైవమైన నవగ్రహ సూర్యహోమం జరిగింది. దండే జగన్నాథం ఆధ్వర్యంలో వేకువజామున రథసప్తమి ముహూర్తంలో సూర్యదేవుడికి హోమం పూజలు నిర్వహించారు. ప్రత్యక్షదైవమైన శ్రీ సూర్య భగవానుని నవగ్రహాల అనుగ్రహం సకల జనులపై ఉండాలని హోమం పూజలు నిర్వహించినట్లు దండే జగన్నాథం తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ కమిటీ చైర్మన్ బైరు ఐలయ్య, కె. శ్రీనివాస్ రెడ్డి, అంబరీశ్ దంపతులు, కోటమర్తి శ్రీనివాస్, సరోజ, సారాగల్ల రమేశ్ ముదిరాజ్, భానోవతు శివనాయక్, దండే భారతిజగన్నాథం, అజయ్‌కుమార్, వేదపండితుడు అమరేందర్, మహిళ భక్తులు పాల్గొన్నారు.


రాజీవ్ గృహకల్ప కాలనీ శ్రీ స్వయంభు అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సూర్యదేవుడికి హోమం నిర్వహిస్తున్న దండే జగన్నాథం దంపతులు.

# యజ్ఞయాగాదులతో జ్ఞానం పెంపొందుతుంది

-యజ్ఞయాగాదులచే పరిసర ప్రాంతాలు పునీతమవుతాయి

-యజ్ఞ ఆచార్య నరేందర్ ఆచార్య స్వామిజీ

**కొడంగల్, జనవరి 25, ప్రభాతవార్త:** సనాతన ధర్మ జాగరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని యజ్ఞ ఆచార్య నరేందర్ స్వామిజీ పిలుపు నిచ్చారు. వేద గురుకులం, అగ్నిపురం, భాగ్యనగరం అధ్వర్యంలో రామేశ్వరం నుండి కాశ్మీర్ వరకు నిర్వహిస్తున్న దేశ కళ్యాణ యజ్ఞ యాత్ర ఆదివారం కొడంగల్ పట్టణానికి చేరుకుంది. ఈ క్రమంలో పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయ ఆవరణలో యజ్ఞం నిర్వహిస్తూ పాల్గొన్న యువతకు పలు సూచనలు చేశారు. హిందూ ధర్మం ఉట్టిపడేలా చిన్నారులకు చిన్నప్పటినుంచే క్రమ శిక్షణను నేర్పించాలని తెలిపారు. ఒకరికొకరు ఐక్యమత్యంతో మెలిగితేనే సంఘటితం అవుతామని, చిన్నారులకు ఇంటినుంచే క్రమశిక్షణను అందించాలని తెలిపారు. నేటి యువతకు భగవద్గీత, వేదాలు చదివించాలని, గోమాతను పూజించడం, యజ్ఞయాగాదులతో జ్ఞానం పెంపొందుతుందని అన్నారు. చిన్నారులకు హిందూధర్మం గురించి ఆధ్యాత్మిక ధార్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. యజ్ఞంతో అగ్గితన ప్రజ్వరిల్లుతుందని, అగ్ని స్వభావం ప్రకాశిస్తుందని అన్నారు. ప్రకాశించే తత్వాన్ని యువత అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతి పొందాలని అన్నారు. హాజరైన భక్తులచే యజ్ఞం చేయిస్తూ సామాగ్రిని వేయించారు. యజ్ఞం, పూజలు, భజనలు నిర్వహించారు. నిర్మలమైన మనస్సుతో భగవంతుడిని స్మరించడం, దైవ కార్యాల నిర్వహణతోనే మానవజన్మకు సార్ధకత లభిస్తుందన్నారు. ఈ యజ్ఞం నిర్వహించడం వల్ల పరిసర ప్రాంతాల్లోని వాతావరణం కాలుష్య నివారణకు తోడ్పతుందని పేర్కొన్నారు. పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ప్రతి ఇంట్లోనూ ఇలాంటి యజ్ఞాలు నిర్వమించడంతో మానసిక ప్రశాంతతో పాటు వాతావరణ కాలుష్య నివారణకు కృషి చేసినట్లువుతుందని అన్నారు. కార్యక్రమంలో హిందూవాహిని, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, యజ్ఞ కార్యక్రమం నిర్వహకులు తేజస్సు ఆచార్య, యోగేష్ ప్రభు, వినోద్ చౌహాన్, ఆర్య సమాజ్ అద్యక్షులు పసారం సత్యకుమార్, ప్రధాన కార్యదర్శి కే. శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న హిందూవాహిని, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు



## శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**మాడ్గుల, జనవరి 25, ప్రభాత వార్త:** మాడ్గుల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ‌ ్మ చెన్నకేశవస్వామి వారి దేవాలయంలో రథ సప్తమీ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఇఒ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించిన ఆయన, అనంతరం స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, లక్ష్మీ ‌ ్మ చెన్నకేశవస్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షి ‌ ంచారు. అలాగే దేవాలయ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

మొదటిసారిగా దేవాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత దేవయ్య గౌడ్, వార్డు సభ్యులు మద్దెల గణేష్, దార అనూష విష్ణు, మొగిల్ల కృష్ణ, యేరుకలి కాటం గౌడ్, ఎమ్మె శివలీల శేఖర్, నూనె పర్వతాలు, ఐక్యత ఫౌండేషన్ మాడ్గుల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు చిక్కుడు జంగయ్య, దార రాములు, మద్దెల యాదయ్య, ఏనుక లక్ష్మణ్, చిక్కుడు శ్రీశైలం, చిక్కుడు కృష్ణయ్యతో పాటు భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో



## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్ఐ మధును ఢీ కొట్టిన కారు

**యాచారం, జనవరి25, ప్రభాతవార్త :** యాచారంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్ఐ మధును ఢీ కొట్టిన కారును నిలిపే ప్రయత్నంలో కారు బ్యానెట్‌పై వేలాడుతూ ఎస్సై శరవేగంగా హైదరాబాద్‌వైపు దూసుకెళ్లిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. డ్రంకన్ డ్రైవ్ తనిఖీ చేస్తుండగా కారణం ఎస్సై మధు నిలిపివేయగా కారు ఉన్న వ్యక్తి డ్రైవర్ అజాగ్రత్తతో నిరక్ష ‌ ్యంగా కారును అతివేగంగా డ్రైవ్ చేస్తూ ఎస్సై కారు బ్యాలెట్ పైనే యాచారంలోని సాయి శరణం గార్డెన్ వరకు తీసుకెళ్ళారు అక్కడికి వెళ్ళగా కారు స్లో చేయగానే దూకేసిన ఎస్సై మధు, కారును వెంబడించిన పోలీసులకు ఇబ్రహీంపట్నం ఖానాపూర్ గ్రామంలో కారును నిలిపి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై మధుకు స్వల్ప గాయాలతో మాల్ పీపుల్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది తిరిగి పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. యాచారం అంబేద్కర్ చౌరస్తాలో బైకును ఢీకొనడంతో ఇద్దరు గాయాలు ఒకరికి చేయి విరిగినట్టు తెలిపారు. కారులో ఉన్న ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు తెలిపారు. నిందితులు హయత్ నగర్ కోహెడ గ్రామానికి చెందిన శ్రీకర్, నితిన్ లుగా గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# గట్టు మైసమ్మ..దండిగ బోనాలు తెచ్చేనమ్మ

(మొదటి పేజీ తరువాయి)

రాజువర్మలు ఉండి బందోబస్తును ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి, ఉత్సవం నిర్వహణ కోసం పెద్ద సంఖ్యలో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేశారు. దాతలకు దేవాదాయ అధికా రులు రశీదులు అందజేసి సత్కారం చేయించారు. మాజీ ప్రజాప్రతి నిధులను, గ్రామపెద్దలను, కులసంఘాల నాయకులను కూడా ఆలయ సిబ్బంది సన్మానం చేశారు. ఆలయం ముందు పెద్ద సంఖ్యలో మేకలు, కోళ్లను బలి ఇచ్చి గుట్ట పరిసరాలలో ప్రజలు టెంట్లు వేసుకొని ప్రత్యే కంగా వంటలు చేసుకొని పండుగ జరుపుకున్నారు. మహి ళా భక్తులు బారులు తీరి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవాదాయ సిబ్బంది బోనాలకు, అర్చన, మేక, కోడిలకు టిక్కెట్లు ఇచ్చి భక్తుల నుంచి రుసుం వసూలు చేశారు. జాతరలో తినుబం డారాలు, పిల్లల ఆటల వస్తువులు, ఫ్యాన్సీ తదితర దుకాణాలు పెద్దసంఖ్యలో వెలిశాయి. దర్శనానికి లైన్‌లో రాకున్నా నాయకులను పదుల సంఖ్యలో అమ్మవారి దర్శనానికి అనుమతిచ్చారని పోలీసుల తీరుపై భక్తులు విస్మయం వ్యక్తం చేశారు.

జాతర సందర్భంగా ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ విభాగం పోలీసులు చౌరస్తాలో ఉండి వాహనాల రాకపోకలను క్రమబద్ధీ కరించారు. పెట్రోల్ బంకు పక్కన ఖాళీస్థలంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. పలు గ్రామాల నుంచి మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ కౌన్సి లర్లు, మాజీ వార్డుసభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని వెళ్లారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ ఈఓలు రవికుమార్, వెంకన్న, చంద్రమోహన్, మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం





అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు బండారి అంజనేయులు, చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మిడి అనురాధ, కడుపోల్ల మల్లేశ్, మేకల పద్మారావు, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్, గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, ఆర్‌టిఏ బోర్డు సభ్యులు బీమిడి జైపాల్‌రెడ్డి, మేడ్చల్ బి కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, కీసరగుట్ట డైరక్టర్ సగ్గు అనిత, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, బిజెపి మున్సిపల్, మండల అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బసవరాజుగౌడ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మెడబోయిన వెంకటేశ, కొమురవెల్లి ఉత్సవ సభ్యులు మెరుగు నరేశ్‌గౌడ్, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, రేసు లక్ష్మారెడ్డి, కందుల కుమార్, నర్రి శ్రీశైలం, సేవాభారత్ ప్రతినిధి కెఎల్‌జి. ప్రసాద్, కులసంఘాల నాయకులు, దేవాదాయ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగం మనందరి సామాజిక బాధ్యత

నాయబ్ తహశీల్దార్ భాస్కర్

**జిల్లేడు చౌదరిగూడెం, జనవరి 25, ప్రభాత వార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం సామాజిక బాధ్యత అని జిల్లేడు చౌదరి గూడెం నాయబ్ తహసిల్దార్ భాస్కర్ అన్నారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని లాల్ పాడు కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నాయబ్ తాసిల్దార్ భాస్కర్ మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం మొదలుకొని నేటి వరకు జరుగుతున్న ఓటు హక్కుపై పరిణామాలను ఒక్కొక్కటిగా విద్యార్థులకు వివరించారు. స్వాతంత్ర భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విని యోగించుకునే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు విద్యార్థి దశ నుంచే ఓటు హక్కు పై బాధ్యతగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సలీం, ఉపాధ్యాయినీలు మంగమ్మ, అంజమ్మ, జి పి ఓ లు ప్రవీణ్, వెంకటేష్,




నవీన్, జంగయ్య, షబ్బీర్, శ్రీను, నర్సింలు, రామస్వామి, సిబ్బంది వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

..జిపిఓ శ్రీనివాస్

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ఓటు అనేది వజ్రాయుధం అని, అమ్ముకోవద్దని, సక్రమంగా వినియోగించుకోవాలని శామీర్‌పేట జిపిఓ ఈగ శ్రీనివాస్ గ్రామ ప్రజలకు సూచించారు.

ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శామీర్‌పేటలోని పాత గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద స్థానిక జిపిఓ ఈగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటర్ల, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిపిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యత అని అన్నారు.

ఓటు అనేది దేశ భవిషత్‌ను మార్చె ఆయుధమని అన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండ సరైన వారిని ఎన్నుకోవటానికి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటును నిజాయితీగా ప్రతి ఒక్కరు వేయాలని అందరితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


శామీర్‌పేటలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగ ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది, గ్రామస్థుల దృశ్యం



## ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు

**కందుకూరు, జనవరి 25, ప్రభాతవార్త:** 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కందుకూరు మండలంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం నుండి మండల కేంద్రం చౌరస్తా జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై అధికారులు ప్రజల చేత ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటు హక్కు కలిగిన వారందరూ ఎన్నికల సమయంలో కచ్చితంగా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, రాజ్యాంగం కల్పించిన ఈ హక్కు ద్వారా ప్రతి పౌరునికి హక్కుతో పాటు గౌరవాన్ని అందిస్తుంది అన్నారు. ప్రపంచంలో అత్యంత పెద్దదైన ప్రజాస్వామ్య దేశం అధిక ఓటర్లు ఉన్న దేశం భారతదేశం అని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కు ద్వారా మంచి పాలకులను ఎన్నుకోవడానికి ఆయుధంగా ఈ ఓటు హక్కు ఉపయోగపడుతుందని విలువలతో కూడిన ఈ ఓటు హక్కును ఉపయోగించుకోవడం ద్వారా మన పాలకులను మనమే నిర్ణయించే విధమైన విధంగా ఓటు హక్కు ఉపయోగపడుతుందని సూచించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని దానికొరకు ప్రభుత్వ యంత్రాంగం అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని సూచించారు .ఈ కార్యక్రమంలో డివిజన్ తహసిల్దారు కందుకూరు మండల తహసిల్దార్ గోపాల్ మహేశ్వరం అప్పలనాయుడు సరూర్నగర్ తహసిల్దారు వేణుగోపాల్ బాలాపూర్ తహసిల్దార్ ఇందిరా అసిస్టెంట్ కమిషనర్ మున్సిపల్ సరూర్నగర్ శ్రీనివాస్ కందుకూరు డిప్యూటీ తాసిల్దార్ శేఖర్ వివిధ గ్రామాల బిఎల్వోలు సూపర్వైజర్లు ఆయా కార్యాలయాల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




## శివాలయంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు

**తలకొండపల్లి, జనవరి25, ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని శివాలయంలో రథసప్తమి సందర్భంగా శివుడికి మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్ అభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా శివ స్వాములకు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ బిక్ష ఏర్పాటు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వానరాసి రాములమ్మ, వెంకటేష్, ఉప సర్పంచి విజయలక్ష్మి విజయ్ కుమార్, నరేందర్ గౌడ్, విష్ణువర్ధన్, వి. శేఖర్, రాజు, రమేష్ యాదవ్, శివ స్వాములు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**తలకొండపల్లి, జనవరి25, ప్రభాత వార్త:** కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయములో ప్రత్యేక పూజలు చేశారు. తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామ పంచాయతీలో లక్ష్మీ చెన్నకేశవస్వామిఆలయంలో కళ్యాణం రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వజ్రాయుధం


మోత్కుపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఓటర్లు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ, వార్డు సభ్యులు,

**కోట్‌పల్లి, జనవరి, 25, ప్రభాతవార్త;** రాజ్యాంగం దేశ పౌరులకు ఇచ్చిన గొప్ప అయుధం ఓటు హక్కువ అని కోట్‌పల్లి సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ, అన్నారు. ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో 25న జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్బంగా వార్డు సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్బంగా అమె మాట్లాడుతూ. మతం జాతి, కులం, వర్గం భాష ఎలాంటి భేదం లేకుండా రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం కొన్ని ఉన్నత వర్గాలు, ధనవంతులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని స్వాతంత్ర్యం అనంతరం 25 జనవరి 1950, నాడు భారత రాజ్యాంగం 21, సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు. దానికి గుర్తుగా 2011, సంవత్సరం నుంచి ఏటా జనవరి 25న, జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. తరువాత ఓటు హక్కును వయస్సు 18, సంవత్సరాలకు ప్రభుత్వం కుదించిందన్నారు. 18, సంవత్సరాలు నిండిన వారికి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఫారం, 6 పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచు మాధవరెడ్డి, తహశీల్దార్ సిబ్బంది బాల్‌రాజ్, వార్డు సభ్యులు ప్రభావతి, ప్రవీణ, ఖాజా, గ్రామస్థులు కె, చంద్రయ్య, మల్లేశం, కె, గోపాల్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం నిలుస్తుంది

జాతీయ ఓటరు దినోత్సవం

ఓటర్ల ప్రతిజ్ఞ చేయించిన తహసిల్దార్




**కొత్తూరు, జనవరి 25, ప్రభాతవార్త:** కొత్తూరు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ రవీందర్ రెడ్డి ఓటర్లతో ప్రజాస్వామ్య ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పరంపరను కాపాడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును విని యోగిస్తామని పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేయాలని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తాసిల్దార్ రవీందర్ రెడ్డి, కొత్తూరు ఇన్స్పెక్టర్ నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, మండల విద్యాధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సంజీవ్, రాంబాబు, జీపీవోలు నరసింహ, సత్యనారాయణ, బీఎల్‌వోలు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైంది

సర్పంచ్ ఎదురె నాగేశ్వర్

**కేశంపేట, జనవరి 25, ప్రభాతవార్త :** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైందని బొదునంపల్లి సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ అన్నారు. ఓటర్ దినోత్సవ సందర్భంగా ఆదివారం బొదునంపల్లి గ్రామంలో ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ దేశం ప్రజాస్వామ్య సంప్రదాయాలను సద్వినియోగించుకోవాలని ఓటును స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా సమాజానికి మేలు చేసే విధంగా ఉండాలని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ అనసూయ వార్డు సభ్యులు వెంకటయ్య బీరప్ప



నరేందర్ గ్రామస్తులు అంజయ్య బాలకృష్ణ రవి శేఖర్ రెడ్డి యాదయ్య మల్లేష్ లక్ష్మయ్య కొమురయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలి


ఓటు హక్కును కల్పించాలని నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత, కాలనీ కార్యదర్శి ఈగ రాజు


ఓటు హక్కును కల్పించాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు

**కీసర, జనవరి25, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు డిమాండ్ చేశారు. ఆదివారం అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూం కాలనీలోని ప్రజలకు ఓటు హక్కును కల్పించాలని ఫార్మ్ 6, ఫార్మ్ 8కి ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమీషనర్, జిల్లా కలెక్టర్‌లు ఓటరు నమోదుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఓటు హక్కు అనేది మనకు లభించిన ఒక గొప్ప హక్కు మాత్రమే కాదు అది మన బాధ్యత కూడా అన్నారు. భారత రాజ్యాంగం మనకు ఓటు వేసే అధికారం ఇచ్చిందన్నారు. ఒక ఓటు చిన్నదిగా అనిపించవచ్చు కానీ కోట్లాది ఓట్లు కలిసి దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎందరో మహనుభావులు ప్రాణ త్యాగం చేశారన్నారు. మనం ఓటు వేయడం ద్వారా వారి త్యాగాలను గౌరవించిన వాళ్లమవుతామన్నారు. ఓటు వేయడం వలన మంచి నాయకులను ఎన్నుకోవచ్చని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చని అన్నారు. అభివృద్ధి, న్యాయం సమానత్వానికి మన గొంతు వినిపించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జికె కాలనీ కార్యదర్శి ఈగ రాజు ముదిరాజు, అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూం ఫేస్ 1 అధ్యక్షులు విజయ్‌కుమార్, కార్యదర్శి షేక్, ఉపాధ్యక్షులు పరశురాం, నాయకులు రమణ, రషీద్, శ్రావణి, పాషా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.